# నవభూమి
## జిల్లా అనుబంధం
11 జనవరి,2024 గురువారం | పేజీలు:9

www.epaper.navabhoomi.in


### ఖజానా ఖాళీ అయినా..1వ తేదే
# ఫించన్లు అందిస్తున్నాం



**నెల్లూరు,నవంబర్ 1,(నవభూమి):**:ప్రతీ నెలా 1వ తేదీనే రాష్ట్రంలో 65లక్షల మందికే ఫించన్లు అందచేస్తున్న ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ కొనియాడారు.నెల్లూరు నగర నియోజకవర్గం పరిధిలోని 3వ డివిజన్ ధీనదయాళ్ నగర్‌లో నవంబరు 1వతేదీ ఫించన్లు పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్, టీడీపీ జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కమిషనర్ సూర్యతేజలతో కలిసి మంత్రి నారాయణ లబ్ధిదారులకి ఇంటికెళ్లి ఫించన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు గత ప్రభుత్వం రాష్ట్ర ఖజానా ఖాళీ చేసి రూ. 10 లక్షల కోట్లు అప్పులు చేసి వెళ్లిపోయిందని మండిపడ్డారు.అయినప్పటికీ సీఎం చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారమే సూపర్ సిక్స్ ని అమలు చేస్తున్నారన్నారు.మా మీద కోపంతో మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి ఫించన్లు సక్రమంగా ఇవ్వకుండా సచివాలయాలకు పిలిపించి అవ్వాతాతల్ని నానా ఇబ్బందులకి గురి చేశాడన్నారు.అయితే చంద్రబాబు ప్రభుత్వం మాత్రం ప్రతీ నెలా 1వతేదే ఉదయం 6గంటలకే పంపిణీ మొదలు పెట్టి అధికారులు,ప్రజా ప్రతినిధులందరూ కలిసి ఇంటింటికెళ్లి లబ్ధిదారులకి ఫించన్లు అందచేసి 98 శాతం పూర్తి చేస్తున్నామని చెప్పారు.పెన్షన్లు పెంచుతున్నట్లు ఇచ్చిన మాట తప్పకూడదని సీఎం చంద్రబాబు ఖజానా ఖాళీ అయినా లబ్ధిదారులకి ఫించన్లు అందచేస్తున్నారన్నారు.గ్రీన్ ట్రిబ్యూనల్ ఆదేశాల మేరకు అక్టోబర్ 15వతేదీ వరకు రివర్‌లో ఇసుక తీసేందుకు వీలు లేదన్నారు.అక్టోబర్ 15 తరువాత ఉచిత ఇసుక పాలసీని తీసుకువచ్చామన్నారు. నెల్లూరు సిటీ పరిధిలో మైన్స్, రెవెన్యూ, కార్పొరేషన్ అధికారులు సుమారు నాలుగు ఇసుక రీచ్‌లను ఏర్పాటు చేశారని తెలిపారు.దీనివల్ల ట్రాక్టర్ ఇసుక రూ. 4వేల నుంచి 5వేలు ఉంటే.. ఒక్క సారిగా రూ. 2వేల నుంచి 1500లోపే పడిపోయిందన్నారు. దగ్గరగా ఉంటే రూ. 1500లు, దూరంగా ఉంటే రూ. 2వేల లోపు





ఖర్చవుతుందన్నారు. దీంతో ప్రజలు ఇసుకని ఎంతో ఫ్రీగా,స్వేచ్ఛగా తీసుకెళుతున్నారన్నారు.మొత్తం మీద ఇసుక రేటు రూ. 1200లకు రావాలన్న ఆలోచనతోనే ప్రజలకి దగ్గర ఏరియాలో రీచ్‌లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఇవన్నీ ప్రజలకి తెలుసునని వైసీపీ వాళ్లు చేస్తోన్న రాద్ధాంతాన్ని పట్టించుకునే పరిస్థితిలో ప్రజలు లేరని ఎద్దేవా చేశారు.ప్రభుత్వం ఏదైతే డిసైడ్ చేస్తుంటే దానిని అమలు చేయడమే మంత్రులు,ప్రజాప్రతినిధులు, అధికారులు బాధ్యత అని చెప్పారు.రాబోయే 10, 15 రోజుల్లో ఇసుక వెయ్యి రూపాయలకే వస్తుందని,ప్రజలకి శుభవార్త చెప్పారు.ఇచ్చిన ప్రతీ హామీని ఒక్కొక్కటిగా కంప్లీట్ చేసి నెల్లూరు నగరాన్ని స్మార్ట్ సిటీగా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్,టీడీపీ జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నారాయణ విద్యాసంస్థల జియం విజయభాస్కర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, నగర అధ్యక్షుడు మామిడాల మధు,టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఉచిత గ్యాస్ పనులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే






### అనమనమూరులో
# రెవెన్యూ గ్రామసభ




**అనమన మూరు, నవంబర్ 1 ( నవభూమి)** అనమనమూరు గ్రామంలో శుక్రవారం రెవిన్యూ గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ రీ సర్వే డి.టి రవికాంత్, సర్వేయర్ మహేష్ బాబు లు పాల్గొని భూ సమస్యలు ఉన్న రైతుల నుంచి అర్జీలు స్వీకరించారు. గ్రామ సభలో వచ్చిన అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించడం జరుగుతుందని వారు తెలియజేశారు. భూ సమస్యలు ఉన్న రైతులు గ్రామసభను వినియోగించుకోవాలని కోరారు. రెవెన్యూ గ్రామ సభలో భూ సమస్యలపై 120 అర్జీలు వచ్చినట్లు రీ సర్వే డి.టి రవికాంత్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జంపు హరిబాబు, వీఆర్వో మారుతి, రైతులు పాల్గొన్నారు.

# పెన్షన్లు పంపిణీ చేసిన.. కలెక్టర్ వెంకట మురళి



**కారంచేడు, నవంబర్ 1 ( నవభూమి)** కారంచేడు లోని అంబేద్కర్ నగర్ నందు శుక్రవారం పెన్షన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకట మురళి పాల్గొని పెన్షన్ దారులకు పెన్షన్లు అందజేశారు. లబ్ధిదారులందరికీ పెన్షన్లు అందాయా లేదా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మొదటి రోజు నూరు శాతం పెన్షన్లు పంపిణీ కావాలని ఆయన అధికారులను ఆదేశించారు. పెన్షన్ దారుల ఇంటి వద్దకే వెళ్లి నేరుగా పెన్షన్లు పంపిణీ చేయాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం పెన్షన్ల పంపిణీ ప్రక్రియ జరగాలని కలెక్టర్ వెంకట మురళి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## గాలాయగూడెంలో పెన్షన్లు పంపిణీ చేస్తున్న టిడిపి కూటమి నేతలు



**దెందులూరు నవంబర్ 1 నవభూమి** దేశంలోనే తొలిసారిగా తెలుగుదేశం పార్టీ కూటమీ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఒకటో తారీకు ముందే అన్ని రకాల పింఛన్లను అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వానికే చెందుతుందని తెలుగుదేశం పార్టీ గాలాయిగూడెం గ్రామ అధ్యక్షులు పూజారి శ్రీనివాసరావు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత వెన్నమనేని రాజా అన్నారు. శుక్రవారం దెందులూరు మండలం గాలాయగూడెం పరిధిలోను అక్కిరెడ్డిగూడెం. పరిధిలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు పూజా శ్రీనివాసరావు . జనసేన దెందులూరు మండలం నాయకులు పూజారి సీతారాం. పూజారి రంగారావు. ఏనుగు దుర్గారావు. అందే సాయి. పూజారి రాజశేఖర్ .

## నాగుల దేవుని పాడులో మరియమ్మతల్లి పండుగ



**దెందులూరు.నవంబరు 1. నవభూమి** నాగుల దేవునిపాడు ఆర్సీఎం చర్చి దేవాలయం లో శుక్రవారం చర్చి ఫాదర్ జేవియర్ ఆధ్వర్యంలో మరియమ్మ తల్లి పండుగ వేడుకలను అంగరంగ వైభవంగా జరిగాయి. ఏలూరు ఆర్ సీఎం పీఠం ప్రొ క్యురేటర్ ఫాదర్ బేతంపూడి రాజు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఫాదర్ జేవియర్ ఫాదర్ రాజు ఆలయంలో దివ్య పూజా బలి అర్పించారు. అనంతరం ఉపదేశీయులు మల్లిక్ విక్టర్ బాబు. దాసు విజయ్ బాలస్వామి. సంఘ పెద్దలు యువత సభ్యులు ఘనంగా సత్కరించారు. చర్చి తరపున జ్ఞాపిక ను అందజేశారు.

## అమరజీవి పొట్టిశ్రీరాములుకు ఘన నివాళి అర్పించిన మేయర్ స్రవంతి జయవర్ధన్

**నెల్లూరు,నవంబర్ 1,(నవభూమి)::**ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆత్మకూరు బస్టాండ్ వద్ద ఉన్న పొట్టిశ్రీరాములు విగ్రహానికి నగర మేయర్ స్రవంతి జయవర్ధన్ పూలమాల వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా మేయర్ స్రవంతి జయవర్ధన్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ఆరాధ్యులు తెలుగు ప్రజల కోసం, ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణాలను సైతం తృణప్రాయంగా త్యాగం చేసిన మహనీయుడు అమరజీవి పొట్టిశ్రీరాములు అని కొనియాడారు. అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాలను,సేవలను స్మరించుకుంటూ ఆయనకు ఘన నివాళి అర్పించడం జరిగింది అన్నారు.నేటి యువత అమరజీవి పొట్టిశ్రీరాములు చూపిన మార్గాన్ని ఆచరించాల్సిన అవసరం ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం చైర్మన్ బత్తిన శేఖర్,మాజీ అట్రాసిటీ సభ్యులు చౌటురు శ్రీనివాసులు,నాయకులు సిరాజ్ ,షఫీ,తదితరులు పాల్గొన్నారు.



### దెందులూరులో దీపం పథకం ఉచిత గ్యాస్ పనులు

# పంపిణీ చేసిన ఎమ్మెల్యే చింతమనేని




**దెందులూరు నవంబర్ 1 నవభూమి** తెలుగుదేశం పార్టీ . కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి తీరతామని అందులో భాగంగా ఆధార్ రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి సంవత్సరానికి మూడు గ్యాస్ బండ్లను ఉచితంగా తమ కూటమి ప్రభుత్వం అందిస్తుందని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ అన్నారు. శుక్రవారం నియోజకవర్గ ముఖ్య కేంద్రం దెందులూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయ సమీపంలో దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు.) దెందులూరు టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ గారపాటి కొండయ్య చౌదరి. గ్రామ టిడిపి అధ్యక్షుడు యిప్పిలి వెంకటేశ్వరరావు యాదవ్. గ్రామ సర్పంచ్ తోట ఏసమ్మ. ఎంపీటీసీ పెనుబోయిన శేషారత్నం. వీరమాచినేని ప్రభాకర్ . మోతుకూరి నాని బాబు తదితరులు. అధికారుల ఆధ్వర్యంలో దీపం పథకం లో భాగంగా ఉచిత గ్యాస్ బండ్లలను పంపిణీ కార్యక్రమాన్ని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన గ్రామ సభలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ దెందులూరు నియోజకవర్గంలో రూ. 20 కోట్ల రూపాయలతో దెందులూరు-పంగిడిగూడెం. రహదారితో పాటు జాతీయ రహదారి ఉండ్రాజవరం అడ్డరోడ్డు. కొవ్వలి హై స్కూల్ రోడ్డు తో పాటు పలు రహదారులకు సంక్రాంతి లోపు రహదారులన్నీ పనులను పూర్తి చేస్తామని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి విక్రమ్ కిషోర్. కలపాల చంద్రశేఖర్ బుజ్జి. టిడిపి నేత తాత



సత్యనారాయణ. బొప్పన సుధా. యలమర్తి శీను బాబు. సంపంగి వేణుగోపాల తిలక్. మండల పార్టీ కార్యదర్శి నాగన్న బోయిన సత్యనారాయణ. తెలుగుదేశం పార్టీ నాయకులు. జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం దెందులూరు వెలమపేటలో ఇంటికి వెళ్లి దీపం పథకంలో గ్యాస్ బండను దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్అందజేశారు.ఈకార్యక్రమంలో తెలుగు దేశం పార్టీనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

### రైతులు మరోసారి రైవాడ

# పోరాటానికి సిద్ధం కావాల్సిందే:సిపిఎం

◆ రైవాడ ఆయకట్టు రైతులు,చీడికాడ రైతులు పోరాటానికి సిద్ధం కండి





**మాడుగుల నవంబర్ 1 నవభూమి** దేవరాపల్లి రైవాడ ఆయకట్టు రైతులు మరో పోరాటానికి సిద్ధం కావాల్సిందేనని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.వెంకన్న పేర్కొన్నారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ అదాని కన్ను రైవాడ , కోణాం ప్రాజెక్టుల పై పడిందని తెలిపారు. దేవరాపల్లి మండలం లోని రైవాడ , చీడికాడ మండలం లోని కోణాం ప్రాజెక్టులకు వచ్చే శారదా నది పైన చల్ల గెడ్డ పైన కోణం ప్రాజెక్టుకు నీళ్లు వచ్చే బోడ్డెరు నది పైన అదాని కన్ను పడిందన్నారు.ఈ రెండు అత్యంత కీలకమైన జీవ నదులతో పాటు నది పరివాహక ప్రాంతాలుగా ఉండడంతో పాటు దట్టమైన అడవులు ఉండం తో ఈ ప్రాంతాన్ని అదాని కంపెనీ హైడ్రోపవర్ ప్లాంట్లులకు ఎంచు కున్నారని తెలిపారు.దీనికి కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు చకచకా అనుమతులు ఇచ్చేస్తున్నాయని తెలిపారు.దీంతో అదాని చేతుల్లోకి రెండు రీజర్వేయర్లు వెళ్ళిపోతు న్నాయని అందోళన వ్యక్తం చేశారు.దీని వలన గిరిజనులు బ్రతుకులు పూర్తిగా బుగ్గి పాలై తీవ్రమైన నష్టం కలగడంతో పాటు కోణాం, రైవాడ ఆయ కట్టు భూములు ఎడారిగా మార బోతున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. ఇప్పటికే అదాని కంపినికి చేందిన ఎజెంట్లు దేవరాపల్లి లో ఆపీసులు నిర్మాణం కోరకు భూసేకరణ మొదలు పెట్టారని తెలిపారు. ఈ ప్రాంతం లోని నివాసం ఉంటు పవర్ ప్లాంట్ పనులు ప్రారంబించాలని నిర్ణఇచ్చారని తెలిపారు.ఇప్పటికే గిరిజనులు ఎక్కడికక్కడ అడ్డుకోని పంపించేస్తున్నారని తెలిపారు. కాని ప్రాజెక్టులు క్రిందన ఉన్న ఆయకట్టు రైతులకు చీమ కుట్టినట్టు అయిన లేక పోవడం తీవ్ర ఆందోళనకు గురి చేస్తుందని తెలిపారు. ప్రాజెక్టులు క్రిందన ఉన్న సర్పంచ్ లు ఎంపిటిసిలు స్తానిక ప్రజా ప్రతినిధులు రాజకీయాలకు అతీతంగా రైతులను చైతన్యం చేసి జోక్యం చేసుకొని రైతులను పోరాటానికి సిద్ధం చేయాలని కోరారు.గిరిజనులు పట్టు వదలకుండా పోరాడుతున్నారని తెలిపారు. దీనికి రైవాడ, కోణం రైతులు ఒకటయ్యి అడ్డు కోవాలని తెలిపారు.ఈ ప్రాంతంలో హైడ్రోపవర్ ప్లాంట్ నిర్మాణం జరిగితే దేవరాపల్లి మండలం లోని వాలాబు పంచాయతీలో సగం గ్రామాలకు చింతలపూడి పంచాయతీ లోని సగం గ్రామాలు అల్లూరి జిల్లాలోని అనంతగిరి మండలం లోని సరియా మాడ్రేబు మాకనబిల్లి దాయిర్తి రేగులపాలెం తముటు కుడియా గ్రామాలతో పాటు చీడికాడ మండలంలోని కోనాం, దేవరపల్లి మండలం లోని రైవాడ ప్రాజెక్టుకు గల ఆయకట్టు భూములు ఉన్న రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. గిరిజనులు జీవన పరిస్తితులు దెబ్బతినడంతో పాటు వన్య ప్రాణులకు,అటవీ ప్రాంతానికి నష్టం కలుగు తుందని తెలిపారు.ఇంత మందికి నష్టం జరుగుతుందని తెలిసి కూడా పాలక వర్గాలు అదాని కంపెనీకి ప్రాజెక్టులను అడవులను తాకట్టు పెట్టి పబ్బం గడుపుకోవాలని చూస్తున్నాయని తెలిపారు అదాని హైడ్రోపవర్ ప్లాంట్ యెక్క ప్రమాదం తీవ్రంగా ఉంటుందని, ప్రజలు గుర్తించాలని తెలిపారు.కోంతమంది స్వార్ధ పరులు మాటలు నమ్మి ప్రజలు మోస పోవద్దని అన్నారు.ఎట్టి పరిస్థితుల్లోనూ పారెస్టు అదికారులు అనుమతులు ఇవ్వరాదని కోరారు.ప్రభుత్వ అదికారులు ఆనుమతులు ఇవ్వడం వలన ఈ ప్రాంతం లోని గిరిజనులకు అదాని మనుసులకు ఘర్షణులు జరిగే ప్రమాదం ఉందన్నారు.ఈ ప్రాంతంలోని హైడ్రో పవర్ ప్లాంట్ పనులు జరగాలంటే గిరిజనులు అనుమతి గ్రామసభ పీసాచట్టం అటవి హక్కులు చట్టం 1/70 చట్టం లాంటి అనేక చట్టాలు ఉన్నాయని , విటిని దిక్కరించి ప్రభుత్వం, పారెస్టు అదికారులు ఏవిదంగా అనుమతులు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. పవర్ ప్లాంట్లు కోసం పనులు ప్రారంబిస్తే ప్రజలు నుండి ప్రత్యేక్ష ప్రతి ఘటన తప్పదని హెచ్చ రించారు.రీజర్వ పారెస్టులో అనుమతులు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. గిరిజనులు చిన్న పాటి పోడు వ్వవసాయం చేస్తె కేసులు పెట్టె ప్రభుత్వం అడవులు నాశనం చేసె అదాని కంపెనీకి అడవులు తాకట్టు పెడాతరా అని ప్రశ్నించారు?.ఈ ప్రాంతం లోని హైడ్రోపవర్ ప్లాంట్ కు ఎటువంటి అనుమతులు ఇవ్వ రాదని కోరారు. అడవులను ప్రాజెక్టులను అదాని కంపెనీకి తాకట్టు పెట్టె ప్రయత్నాలను ప్రభుత్వాలు వెంటనే విరమించుకోవాలని, డిమాండ్ చేసారు. రైవాడ కోణం ఆయకట్టు రైతులు రాజకీయాలకు అతీతంగా అందోళనకు సిద్ధం కావాలని వెంకన్న కోరారు.

## టీటీడీ బోర్డు సభ్యులుగా వైద్యం శాంతా రామ్ ఎంపికపై హర్షం



**దెందులూరు నవంబర్ 1 నవభూమి** తిరుమల తిరుపతి దేవస్థాన పాలకవర్గ మండల సభ్యులుగా నియమతులైన ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సాధికార కమిటీ అధ్యక్షులు వైద్యం శాంతారామ్ కి శుభాకాంక్షలు తెలుపుతున్నామని దెందులూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయి బ్రాహ్మణ సాధికార సంఘం నియోజకవర్గ అధ్యక్షులు కొప్పాక వెంకటేశ్వరరావు (కొండ) అన్నారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధి సంక్షేమానికి నిరంతరం పాటుపడి పార్టీ పట్ల నిబద్ధత క్రమశిక్షణకు మారుపేరు అయినటువంటి మా సోదరుడు వైద్య శాంతారామ్ కి తిరుపతి పవిత్ర తను కాపాడేందుకు భక్తుల ఇబ్బందులను తొలగించేందుకు హిందుత్వ పరిరక్షణ తిరుమల పవిత్రతను కాపాడేందుకు కృషి చేస్తారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కి, ఐటీ విద్య శాఖ మంత్రి నారా లోకేష్ కి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి మాదెందులూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సాధికార కమిటీ అధ్యక్షులు కొప్పాక వెంకటేశ్వరరావు (కొండ)తో పాటు పార్టీ నాయకులు కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండల సభ్యులుగా ఎంపికైన శాంతారామును గాలాయగూడెం టిడిపి నేత కొప్పాక వెంకటేశ్వరరావు కొండ ఘనంగా సన్మానించారు

## జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో దెందులూరు క్రీడా విద్యార్థుల ప్రతిభ

**దెందులూరు. నవంబర్ 1 నవభూమి** జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధ్వర్యం లో జరిగిన జిల్లాస్థాయి ఆల్ ఇండియా ప్రభుత్వ సివిల్ సర్వీసెస్ ఉద్యోగుల ఆటల పోటీలలో దెందులూరు నియోజకవర్గం క్రీడా ఉపాధ్యాయులు తమ ప్రతిభను దెందులూరు మండలం పోతునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ హుసేన్ వలి చెస్ క్యారం బోర్డు మ్యూజిక్ పోటీలలో మరియు ఎస్ వి కే డి నాగరాజు బాబు షాట్ పుట్ డిస్కస్ త్రో టేబుల్ టెన్నిస్ పోటీలలో మరియు ఎం కృష్ణారావు ఫిజికల్ డైరెక్టర్ లాంగ్ జంప్ కోకో రెజ్లింగ్ పోటీలలో గెలుపొందారు .అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొవ్వలి ఫిజికల్ డైరెక్టర్ జి శ్రీనివాసరావు సాట్ పుట్ లో గెలుపొందారు. నవంబర్ మొదటి వారంలో విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి ప్రభుత్వ సివిల్ సర్విస్ ఉద్యోగుల ఆటల పోటీలలో పాల్గొంటారని కొవ్వలి ప్రధానోపాధ్యాయులు శ్రీ శర్మ మరియు పోతునూరు హెచ్ఎం ఎస్.కె వలి తెలియజేశారు. ఈ సందర్భంగా పోటీలలో గెలుపొందిన ఉపాధ్యాయులను ఎంఈఓ లు ఆర్ ఐ పి ఎం మనోహర్ గోపన్నపాలెం పాఠశాల సిబ్బంది గ్రామ పెద్దలు నాయకులు పలువురు అభినందించారు.



### దెందులూరు మండలంలో ఉత్సాహంగా

# టిడిపి పార్టీ సభ్యత్వ నమోదు

**దెందులూరు. నవంబర్ 1 నవభూమి** దెందులూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు ఉత్సాహంగా వేగవంతంగా జరుగుతుందని టిడిపి దెందులూరు మండల అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు). దెందులూరునియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు మోతుకూరి నాని బాబు అన్నారు. శుక్ర వారం దెందులూరు పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా దివంగత ఎన్టీ రామారావు పార్టీని స్థాపించడం జరిగిందన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని ప్రగతి పథంలో పయనించేందుకు అడుగులు వేస్తున్నారన్నారు .దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా ఆయనకున్న సీనియార్టీని నియోజకవర్గాన్ని జిల్లాలో నెంబర్ వన్ నియోజవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారన్నారు. టిడిపి అన్ని విభాగాల నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు పార్టీ సభ్యత్వ నమోదులో విశిష్ట సేవలు అందిస్తున్నారని అన్నారు.పార్టీ సభ్యత్వ నమోదులో నూరు శాతం లక్ష్యాలు సాధనకు పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు శ్రమించి దెందులూరు నియోజకవర్గం మంచి పేరు తీసుకురా వాలని మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు మోత్కూరు నానిబాబు. కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత మండల మాజీ



వైస్ ఎంపీపీ. మండల పార్టీ కార్యదర్శి నాగన్న బోయిన సత్యనారాయణ .పెరుగు గూడెం గ్రామ మాజీ సర్పంచ్ యలమర్తి శ్రీనివాసరావు. గ్రామ టిడిపి అధ్యక్షుడు పావులూరి దశరథరామయ్య. టిడిపి నేత ముమ్మడి మోహన్ రావు. బీసీ సెల్ మండల అధ్యక్షుడు నున్న లక్ష్మణ్ బాబు. తెలుగుదేశం పార్టీ యువ నేత ఉండ్రాజవరం బూత్ ఇంచార్జ్ బాయి రాంప్రసాద్. ఎర్నేటిపండు.తెలుగుదేశంపార్టీనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

### సీఎం చంద్రబాబు ఇళ్ల స్థలాల పంపిణీ

# హామీని అమలు చేయాలి

- పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇవ్వాలి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్
- ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు కేటాయించాలి
- 18 నుంచి రాష్ట్రవ్యాప్తంగా అర్జీలు ఆందోళనలు




**నవభూమి – బాపట్ల :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన తర్వాత పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తానని ఇచ్చిన హామీని త్వరితగతిన అమలు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ తెలిపారు. సిపిఐ బాపట్ల జిల్లా కార్యాలయంలో శుక్రవారం బాపట్ల జిల్లా సమితి ముఖ్య నాయకుల సమావేశం బాపట్ల నియోజకవర్గం సిపిఐ కార్యదర్శి బక్క వెంకట రామకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జల్లి విల్సన్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం హయాంలో పేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సెంట్లు, పట్టణాల్లో 1 సెంటు చొప్పున ఇళ్లస్థలాల పట్టాలు ఇచ్చారని నివాసయోగ్యం కానీ ప్రాంతాల్లో కేటాయించడం ప్రజలు అనాసక్తి చూపించారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రజలకు ఇస్తున్న 1 సెంటు స్థలం పేదల నివాసానికి ఏమాత్రం సరిపోదని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ), ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికెఎంయు)లు ఆనాడే వైసిపి ప్రభుత్వానికి చెప్పిన ఖాతరు చేయకుండా మొండిగా ముందుకెళ్లిందన్నారు. కాకి లెక్కలతో 32 లక్షల మందికి ఇళ్లపట్టాలు ఇచ్చినప్పటికీ పేదలు ఆ స్థలాలపట్ల సుముఖత చూపలేదన్నారు. ఇంటి నిర్మాణానికి ఇచ్చే ఆర్థికసహాయం కూడా కేవలం రూ.1,80,000 లక్షలు మాత్రమే ప్రకటించటంతో పునాదులు కూడా పూర్తిచేయలేమని పేదలెవ్వరూ కూడా ఇంటి నిర్మాణం చేపట్టలేదన్నారు. దీంతో వైసిపి ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్లస్థలాలు, పట్టాలు నిరుపయోగంగా మారాయన్నారు.ప్రస్తుత వ ు ు ఖ్య వ ు ం ( తి చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల చొప్పున ఇళ్లస్థలాలు, ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షల చొప్పున ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇంటి స్థలాల కేటాయింపుపట్ల చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సానుకూలంగానే ఉందన్నారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో సిమెంటు, ఇసుక, ఇటుక, ఇనుము, కంకర తదితర సామాగ్రి ధరలు పెరిగిన నేపథ్యంలో గృహ నిర్మాణానికి రూ.5 లక్షలకు పెంచి మంజూరు చేయాలన్నారు.అదేవిధంగా పేదల ఇళ్ల నిర్మాణానికి సిమెంట్, ఇసుక, ఇనుము, ఇటుక, కంకర ప్రభుత్వమే ఉచితంగా సరఫరా చేయాలని కోరారు. ఇళ్లస్థలాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పట్టణాల్లో, గ్రామాల్లో నివాసయోగ్యంగా, గృహ నిర్మాణానికి అనువైన ప్రాంతాలను గుర్తించి గత వైసిపి ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన లేఅవుట్లను మార్పుచేసి పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు చొప్పున ఇళ్లస్థలాలను కేటాయించాలని కోరారు. అదేవిధంగా రోడ్లు, విద్యుత్, త్రాగునీరు, డ్రైనేజీ పారుదల వంటి మౌలిక సౌకర్యాలు కల్పించాలాన్నారు పేదలకు ఇళ్లస్థలాలు, ఇళ్ల నిర్మాణం కోసం సిపిఐ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నవంబర్ 18వ తేదీన సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామ,వార్డు సచివాలయాల వద్ద పేదలతో వ్యక్తిగత అర్జీలు అందించి, ఆందోళన కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు . ఇప్పటికే పట్టణాల్లో 1 సెంటు పట్టా ఉన్నవారు 2 సెంట్ల కొరకు, గ్రామాల్లో ఒకటిన్నర సెంట్లకు పైబడి పట్టా ఉన్నవారు 3సెంట్ల కొరకు దరఖాస్తులు చేయాలని ఇళ్లస్థలాలు లేనివారు కొత్తగా తమ వ్యక్తిగత అర్జీలతో ఈ ఆందోళన కార్యక్రమంలో పాల్గొనాలని జల్లి విల్సన్ పిలుపునిచ్చారు. సిపిఐ పార్టీ 100వ ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లాలో ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని కోరారు. ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేసేందుకు పార్టీ నాయకులు ప్రజా సంఘాలు ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బత్తుల శామ్యూల్ జేబీ శ్రీధర్, తుమ్మల పూర్ణ చంద్రశేఖర్, దొంతి రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, కోలా వీరాంజనేయులు, గెల్ల వెంకటప్పయ్య, అక్కల నాగమణి, మేడ వెంకట్రావు, యాటగిరి శ్రీనివాసులు, మేకల రమణయ్య, పొట్లూరి అంకమ్మరావు, వీర్లంకమ్మ, యానాదమ్మ, ఎం సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

## హెూటల్ సాహను సందర్శించి..ఆదరించండి

### హెూటల్ సాహ అధినేత అతిక్ అహ్మద్

### అట్టహాసంగా నూతన హెూటల్ సాహ ప్రారంభం








**నెల్లూరు,అక్టోబర్ 28,(నవభూమి)::**నెల్లూరు నగరంలోని మనుమశుద్ధినగర్ వీధి ఎదురుగా ఇరుకళమ్మ గుడి గేట్ నుంచి ఆత్మకూరు బస్టాండ్ కు వెళ్లే మెయిన్ రోడ్డులో నూతన హెూటల్ సాహ ప్రారంభానికి ముఖ్యఅతిథిలుగా జై కుమార్ రెడ్డి, జాఫర్,రాము,ఇంతియాజ్,కాలేషా,సిద్దిక్ లు పాల్గొని.. హెూటల్ సాహ అధినేతలు అతిక్ అహ్మద్,కరిముల్లా,బంధుమిత్రులతో కలిసి అట్టహాసంగా నూతన హెూటల్ సాహను ప్రారంభించారు.ఈ సందర్భంగా హెూటల్ సాహ అధినేతలు అతిక్ అహ్మద్ మాట్లాడుతూ నెల్లూరు నగరంలోని మనుమశుద్ధినగర్ వీధి ఎదురుగా వాకర్ రోడ్డులో నూతన సాహ హెూటల్ ను ప్రారంభించడం జరిగిందన్నారు.ఈ హెూటల్ సా హలో కస్టమర్లు రుచులు ఊరించే విధంగా ఉదయం పూట పాయ,చికెన్ కర్రీ,బోటి కర్రీ,దోశ, వడ ప్రతిరోజు అందుబాటులో ఉంటుందని,అలాగే మధ్యాహ్నం, సాయంత్రం పూట చికెన్ బిరియాని, చికెన్ దోస అందుబాటులో ఉంటుందన్నారు.మరి ముఖ్యంగా ఆదివారం రోజు ఉదయం పూట మటన్ బిరియాని,మటన్ దోశ ఈ హెూటల్లో లభిస్తుందన్నారు.%అ%నెల్లూరు నగర ప్రజలందరూ కుటుంబ సమేతంగా ఈ హెూటల్ సాహ కు విచ్చేసి.. సందర్శించి ఆదరించాలని కోరారు.

## లూటుకుర్రు డ్రైవ్ ఫ్రైడే కార్యక్రమం

**మామిడికుదురు. .నవంబర్ 1 నవభూమి.** మామిడి కుదురు మండలం లూటుకుర్రు గ్రామంలో శుక్రవారం డ్రైవ్ ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు దీనిలో భాగంగా ముంపినీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో బ్లీచింగ్ చేయించారు. దోమల వ్యాప్తి చందకుండా చెందకుండా లార్వా నిర్మూలనకు చర్యలు చేపట్టారు గ్రామ సర్పంచ్ అడబాల తాతకాపు పర్యవేక్షణలో ఈ కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సూర్యనారాయణ రాజు పాలకవర్గ సభ్యులు . జనసేన నాయకుల విళ్ల సుబ్బారావు ఎన్డీఏ కోటమ నాయకులు తదితరులు పాల్గొన్నారు



### సంక్షేమం,అభివృద్ధి రెండు కళ్లుగా పని చేస్తున్న ఏకైక సీఎం

# చంద్రబాబు నాయుడు

- రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ
- నెల్లూరు 9వ డివిజన్‌లో దీపం 2.0 పథకాన్ని ప్రారంభించిన మంత్రి నారాయణ
- ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తాం





**నెల్లూరు,నవంబర్ 1,(నవభూమి)::**రాష్ట్రంలో అభివృద్ధి,సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వ్యూహాత్మకంగా సుపరిపాలన సాగిస్తున్నారని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు.నెల్లూరు నగర నియోజకవర్గం పరిధిలోని 9వ డివిజన్‌లో ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ పథకాన్ని మంత్రి నారాయణ పాల్గొని.. జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్, నగర కమిషనర్ సూర్య తేజ,ఆర్డీవో అనుష, డీఎస్‌వో వెంకటరమణ,సివిల్‌సప్లై డైరెక్టర్ పట్టాభిరామిరెడ్డి,పలు శాఖల అధికారులతో కలిసి గ్యాస్ బండిని జెండా ఊపి అట్టహాసంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖమంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ అర్హులైన వారందరికీ లబ్ధి చేకూరేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దీపం 2.0 పథకాన్ని ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గత ఐదు సంవత్సరాల్లో రాష్ట్రంలో పరిపాలన ఎలా జరిగిందో ప్రజలందరికీ తెలుసన్నారు. ప్రతినిత్యం రాష్ట్ర ప్రజలు బిక్కుబిక్కుమంటూ జీవనం సాగించారని తెలిపారు.ఉదయం లేస్తే... రాత్రి పడుకునేవరకు ఏ సమయంలో ఏం జరుగుతుందోనని అర్థం కాని పరిస్థితి ఉండేదన్నారు.అరెస్ట్, జైల్లో పెట్టడమే పనిగా గత ప్రభుత్వ పాలన సాగిందని విమర్శించారు.కానీ నేడు కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజలంతా ప్రశాంతంగా ఉన్నారని తెలిపారు. చంద్రబాబునాయుడు అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలంతా సంతోషంగా ఉంటున్నారని చెప్పారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటిని ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారని తెలిపారు.దీపం 2.0 ద్వారా నెల్లూరు జిల్లాలో 4,06,552 మందికి లబ్ధి చేకూరుతుందన్నారు. నెల్లూరు అర్బన్‌లో 61,143 మందికి ఈ పథకం ద్వారా ప్రయోజనం కలుగుతుందని మంత్రి తెలియజేశారు.ఈ పథకం కింద ప్రతి నాలుగు నెలలకొకసారి ఒక సిలిండర్ ఉచితంగా లభిస్తుందన్నారు.గ్యాస్ బుక్ చేసుకున్న తర్వాత మీరు డబ్బు కట్టి సిలిండర్ తీసుకున్న 24 నుంచి 48 గంటలలోపు తిరిగి నగదు పొందవచ్చని తెలిపారు.ఏడాదిలో మూడు దఫాలుగా ఉచిత గ్యాస్ సిలిండర్లను ఇవ్వడం జరుగుతుందన్నారు. త్వరలో ఉచిత బస్ ప్రయాణం కూడా కల్పిస్తామని,అదేవిధంగా చదువుకునే ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి రూ.15 వేలు అందిస్తామని,రైతులు,మహిళలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని స్పష్టం చేశారు.అయితే గత ప్రభుత్వంలో జగన్‌మోహన్‌రెడ్డి 10 లక్షల కోట్ల రూపాయలు అప్పు చేసిందని తీవ్రస్థాయిలో మంత్రి నారాయణ మండిపడ్డారు.రాష్ట్రంలో అందివచ్చిన అన్నింటిని తాకట్టు పెట్టిన దౌర్భాగ్యపు పాలన జగన్ చేశారని దుయ్యబట్టారు.ఈ క్రమంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని తెలిపారు. రాష్ట్ర భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వ్యూహాత్మకంగా పాలన సాగిస్తున్నారని చెప్పారు. అదేవిధంగా నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలో అనూహ్యంగా 74వేల మెజార్టీ ఇచ్చిన ప్రజల రుణం తీర్చుకునేలా పరిపాలన సాగిస్తానని మంత్రి తెలిపారు.నెల్లూరులో ఆగిపోయిన పథకాలన్నింటిని పునఃప్రారంభిస్తామని చెప్పారు. ప్రధానంగా అండర్‌గ్రౌండ్‌డ్రైనేజి, తాగునీటి పథకాలను యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తామన్నారు.అదేవిధంగా పార్కుల డెవలప్‌మెంట్,నగరంలో పలుచోట్ల డ్రైన్లు, రోడ్ల నిర్మాణాన్ని చేపడుతుమని తెలిపారు.ఇందుకోసం విరివిగా నిధులను మంజూరు చేయిస్తున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నుడా మాజీ ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి,మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్ అనురాధ,నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ ముప్పాళ్ల విజేతరెడ్డి,నగర టీడీపీ అధ్యక్షుడు మామిడాల మధు,బాలాజీ,నయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ హామీల అమలులో మరో ముందడుగు

- దేవాదాయ,ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి




**ఆత్మకూరు,నవంబర్1,(నవభూమి)::**గత ప్రభుత్వం చేసిన అప్పుల భారాన్ని మోస్తూ.... ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను తమ ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని రాష్ట్ర దేవాదాయ,ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు.ఆత్మకూరు పట్టణం అంబేద్కర్ నగర్లో దీపం-2 ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని మంత్రి ప్రారంభించారు. ఇంటింటికివెళ్లి మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేసిన మంత్రి ఆనం, ఎన్నికల ముందు ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి అమలు చేశారని మహిళలకు వివరించారు.ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా మరో అడుగు ముందుకేసి మహిళలకు ప్రతి ఏడాది ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందించనున్నట్లు చెప్పారు.గత ప్రభుత్వం మిగిల్చిన 11లక్షల కోట్ల అప్పుల భారాన్ని మోస్తూ కూడా కోట్లాది రూపాయల ఖర్చుతో ఉచిత సిలిండర్ల పథకానికి శ్రీకారం చుట్టి మహిళలకు దీపావళి కానుక ప్రకటించిన మహిళా పక్షపాతి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. భారతదేశంలోనే మొట్టమొదట ి సారిగా దీపం-1 పథకాన్ని ప్రవేశపెట్టి మహిళలకు ఉచితంగా గ్యాస్ స్టవ్ లు,సిలిండర్లు అందించిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని,ఇప్పుడు మళ్లీ ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందజేయడం పట్ల రాష్ట్రంలోని మహిళలందరి తరపున ముఖ్యమంత్రి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.నాలుగు నెలలకు ఒకసిలిండర్ చొప్పున ప్రతి సంవత్సరం మూడు సిలిండర్లు ప్రభుత్వం ఉచితంగా అందిస్తామని,సిలిండర్ బుక్ చేసుకున్న 48 గంటల్లోగా వినియోగదారులు చెల్లించిన డబ్బులు మొత్తం వారిఖాతాల్లో జమ అవుతుందన్నారు. ఆత్మకూరు పట్టణంలో 23313,జిల్లాలో 406552 మంది వినియోగదారులకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందించినట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్,ఆర్డీవో పావని,మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, మున్సిపల్ చైర్పర్సన్ వెంకటరమణమ్మ,ఎంపీపీ వేణుగోపాల్ రెడ్డి, పెద్ద ఎత్తున మహిళలు, నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీలో నుంచితెలుగుదేశం పార్టీలోకి పెండెం రాజేంద్ర



(నవభూమిప్రతినిధి ): వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ జి.కొండూరు మండల పార్టీ లో అంతర్గత కుమ్ములాటలో భాగంగా పక్క చూపులు చూస్తున్న ద్వితీయ శ్రేణి నాయకులు

ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ ఓడిపోయిన తరువాత పార్టీనీ నియోజక వర్గంలో నడిపించే నాయకులు లేక పార్టీ క్యాడర్ అయోమయంలో ఉందిలి లిఇటువంటి పరిస్థితిలో పార్టీ క్యాడర్ కొద్దిగా ఊపిరి పీల్చుకునే అంశం ఈ నెల 6వ తారీఖున పార్టీ నీయోజకవర్గస్థాయి కార్యకర్తల మీటింగుఏర్పాటు చేసుకుంది ఇటువంటి పరిస్థితిలో వై. సి .పి పార్టీనుంచి అధికార తెలుగు దేశం పార్టీ వలసలను ప్రోత్సహించే విధంగా ప్రణాలికలు రచిస్తున్నట్లు సమాచారం ఇందులో భాగంగా నే జి.కొండూరు మండలం లో ఉన్న నాయకులను చేర్చుకొనే ఆలోచనలతో ఉన్నట్లు తెలుస్తుంది ఇందులో మొదటిగా వినిపించే పేరు పెండె%శీ% రాజేంద్ర పేరు వినిపిస్తుంది మొదటినుంచీ మైలవరం యం.యల్. ఏ గారికి అత్యంతలి లినమ్మకస్తుడిగా, అనుచరుడిగా ఈయన వ్యవహరించేవారు గతంలో నియోజకవర్గం లో వసంత, జోగి వర్గాలుగా క్యాడర్లి లివిడిపోయిన సమయంలో ఈయన మాత్రం వసంతకే ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తూ ఆయన అనుచరుడిగా నే కొనసాగారు ,వసంత పార్టీని విడచి టి.డి.పి లోకిలి లివెళ్ళేశమయంలో తనతో పాటు వెళ్లకుండా వైసిపి పార్టీలో నే ఉండిపోయారు ఆ మధ్య కాలంలోలి లిజి.కొండూరు పార్టీ అధ్యక్ష పదవిని కూడా కేటాయించాలని కోరిన అది జరగలేదు కానీ ఇప్పుడు మారిన సమేకరణాలతో వసంత నియోజకవర్గ యం. ఎల్. ఏ.గా ఉండటం,జోగి రమేష్ వైసిపి పార్టీ నియోజకర్గ ఇన్చార్జి గా రావడంతో గతంలో జరిగిన కొన్ని కొన్ని సంఘటనల దృశ్య ఈ వార్తకు బలం చేకూరుతుంది ఇది ఊహగానమ లేక నిజమా అనేది తెలియాల్సి ఉంది లిఒకవేళ ఇది నిజమైతే చాలామంది నాయకులులి లివలసబాట పట్టడం ఖాయం ఈ వలసలను వైసిపి ఎలాఅడ్డుకట్ట వేస్తదో చూడాలి

# అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ఘననివాళులు అర్పించిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

**నెల్లూరు,నవంబర్ 1,(నవ భూమి)::** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నెల్లూరు నగర నియోజకవర్గంలోని రాంజీ నగర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి నగర ఇంచార్జ్,ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాలను వారు స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ పొట్టి శ్రీరాములు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చెపట్టి ప్రాణ త్యాగం చేశారని గుర్తు చేశారు.ఆ మహనీయుడు కృషి ఫలితంగానే తెలుగు వారి కోసం ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందన్నారు.అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో 8వ డివిజన్ కార్పొరేటర్ కామాక్షిదేవి,కిషన్,సాయి, గిరీష్,పేర్నేటి కోటేశ్వర రెడ్డి,ఉమా రెడ్డి,విద్యార్ధి విభాగం నాయకులు శేష సాయి,తౌఫిక్,కుమార్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



# ఇద్దరూ ఇద్దరే..

## చిక్కుల్లో ఉన్నారా..చక్కబెట్టుకున్నారా?

- కిమ్మనని డాక్టర్,గమ్మునున్న రిజిస్ట్రార్ వీరిద్దరూ చట్టానికి అతీతులా?
- ఉన్నతాధికారులకు వీరంటే ఎందుకంత ఇష్టం
- కర్నాటక సీఎంకే తప్పలేదు 'ముడా' కష్టం





**ఆదోని,నవంబరు1(నవభూమిప్రతినిధి):** ఆదోనిలో భూకబ్జా రాజకీయాలు ఎప్పుడూ హాట్‌టాపిక్‌గా ఉంటాయి. ఆదోని బీజేపీ ఎంఎల్ఏ డాక్టర్ పార్ధసారథి స్నేహితుడ్కెన పంటి డాక్టర్ భూకబ్జాకు పాల్పడ్డ విషయం ప్రస్తుతం ఆదోని రాజకీయాలను కుదిపేస్తోంది. తన స్నేహితుడు డాక్టర్‌కు లాభం చేకూరేలా ఎంఎల్ఏ నిర్ణయం తీసుకున్నారని అనేకమంది ఆరోపించారు. ఐతే ఎంఎల్ఏ డా.పార్ధసారథి మాత్రంతనకు ఆ భూకబ్జాలో ఎటువంటి సంబంధం లేదని, వెంటనే విచారణకు ఆదేశించి డాక్టర్ చేసుకున్న అక్రమ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌ను రద్దు చేయమంటూ ఆదేశించానన్నారు. 48 గంటల్లో సదరు డాక్టరుకు సంబంధించిన రిజిస్ట్రేషన్‌ను అధికారులు రద్దు చేశారని ఎంఎల్ఏ డా.పార్ధసారథి ప్రకటించారు. ఇక్కడే అందరికీ అంతు చిక్కనిది ఏమిటంటే "తప్పు చేసేశాం.. అందరం చిక్కుల్లో పడ్డాం.. తర్వాత సరిదిద్దేసుకున్నాం .." అని తప్పు చేసినవారంతా కిమ్మనకుండా ఉండిపోయారా? ఇక్కడే నవభూమి ప్రతినిధి మేసా డేవిడ్‌కు కర్నాటక సీఎం సిద్ధరామయ్య తన భార్య కోసం చేసిన 'ముడా' (మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ) స్కాం గుర్తుకొస్తోంది. మైసూరు శివారులోని గ్రామీణ ప్రాంతాల్లో కర్ణాటక సీఎం సిద్ధరామయ్య సతీమణి పార్వతమ్మ పేరున కొంత భూమి ఉంది. అయితే అవసరాల దృష్ట్యా ఆ భూములను సేకరించిన ప్రభుత్వం.. వాటికి బదులుగా నగరం లోపల అత్యంత ఖరీద్కెన ప్రాంతాలలో స్థలాలను సేకరించినట్టు ఆరోపణలు వచ్చాయి. క్యాబినేట్ ఆమోదం లేకుండానే భూమిని సీఎం సతీమణికి ఎవరు కేటాయించారని, ఈ వ్యవహారంలో ఏకంగా నాలుగు వేల కోట్లు చేతులు మారిందని ఆరోపణలు వెల్లువెత్తాయి. విలువైన భూములను కేటాయించడం పట్ల లోకాయుక్తకు సామాజిక కార్యకర్తలు ఫిర్యాదు చేసారు. దీంతో కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చిక్కుల్లో పడ్డారు. సిద్ధరామయ్య కనుసన్నల్లోనే ఈ కుంభకోణం జరిగిందనేది ప్రతిపక్షాల ప్రధాన ఆరోపణ. దీంతో సిద్ధరామయ్యకు రాజకీయంగా ఇబ్బందికరమయిన పరిస్థితులు ఎదురయ్యాయి. ఈ నేపథ్యంలోనే సిద్ధరామయ్య భార్య తనకు నగరంలో కేటాయించిన స్థలాలను వెనక్కి తిరిగి ఇవ్వడానికి సిద్ధపడిరది. ఐతే ముడా భూముల కేటాయింపులో అక్రమాలు జరిగాయి కాబట్టే సీఎం సతీమణి ముందు జాగ్రత్త చర్యగా నగరంలో తనకు కేటాయించిన భూములను వెనక్కి ఇవ్వడానికి సిద్ధపడిరదని, ప్రదీప్‌కుమార్, టీజే అబ్రహాం, స్నేహమయి అనే ముగ్గురు సామాజిక కార్యకర్తలు న్యాయస్థానంలో పిటీషన్ దాఖలు చేసారు. ఇందులో సిద్ధరామయ్యకు ప్రమేయం ఉందని వారు ఆరోపించారు. సీఎం అయినా ఆయన చట్టానికి అతీతుడు కాడు కదా .. విచారణకు ఆదేశించాల్సిందేనంటూ చివరకు వారు గవర్నర్‌కు ఫిర్యాదు చేసారు. ఈ నేపథ్యంలో గవర్నర్ నిర్దేశించిన ప్రకారం అవినీతి నిరోధక చట్టం, 1988లోని సెక్షన్ 17, భారతీయ నాగరిక సురక్ష సంహిత సెక్షన్ 218 ప్రకారం ముఖ్యమంత్రి సిద్ధరామయ్యపై ప్రాసిక్యూషన్‌కు అనుమతి ఎందుకు ఇవ్వకూడదో సమాధానం ఇవ్వాలని గవర్నర్ షోకాజ్ నోటీసు ఇచ్చారు. నోటీసును ఉపసంహరించుకోవాలని సిద్ధరామయ్య నేతృత్వంలోని ప్రభుత్వం సూచించినా చివరకు సిద్ధరాయ్య విచారణ ఎదురుకోక తప్పని పరిస్థితులు నేటికి నెలకొన్నాయి. ఒక భూకుంభకోణం ఆరోపణల పర్వంలోలో ఒక రాష్ట్ర ముఖ్యమంత్రే విచారణ ఎదుర్కోబోతుంటే ఆదోనిలో భూస్కాంకు పాల్పడ్డ డాక్టర్ మీదగాని, ఆ డాక్టర్‌కు సహకరించిన సబ్ రిజిస్ట్రార్ గాని వారిపై ఎటువంటి విచారణ ఉండదా? డాక్టర్ ఫ్రాడ్ చేసినా తిరిగి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌ను రద్దు చేసుకున్నారు కదా అంటే సరిపోతుందా? కర్నాటక ముఖ్యమంత్రి భార్య పార్వతి కూడా తనకు కేటాయించిన భూములను వెనక్కి తిరిగి ఇచ్చేందుకు సిద్ధపడ్డా సీఎంపై విచారణ ఆగిపోయిందా? లేదు కదా? తప్పు చేసారా..లేదా ? అవినీతికి పాల్పడ్డారా ..లేదా? అన్నదే ముఖ్యం. అందుకు కర్నాటకలో చాలా పవర్‌ఫుల్‌గా ఉన్న లోకాయుక్తలో కేసు నమోదు అయింది. విచారణ దశలో ఉంది. మరి ఇక్కడ కూడా మనం ఆలోచించాలి. తప్పయిపోయిందని.. సరిదిద్దుకుున్నామని సబ్ రిజిస్ట్రార్, డాక్టర్, అధికారులు కిమ్మనకుండా ఉంటే వారి మీద విచారణ ఉండదా? వారిపై క్రిమినల్ కేసులు ఉండవా? ఇదెక్కడి న్యాయం? భూకబ్జాకు పాల్పడ్డ డాక్టర్ కేసులో ఎంఎల్ఏ డా.పార్ధసారథి ప్రమేయం ఉందా? లేదా? అది కూడా ముఖ్యమే. కాగా తనకేం మాత్రం సంబంధం లేదని ఎంఎల్ఏ చెబుతూ తన పేరును వాడుకుంటూ ఎవరైనా .. ముఖ్యంగా తన పార్టీకి చెందిన వారయనాసరే అక్రమాలకు పాల్పడితే సహించేది లేదని స్పష్టం చేసారు. సరే ఎంఎల్ఏను అటుంచితే మరి తప్పుడు డాక్యుమెంట్లతో ఫ్రాడ్‌కు పాల్పడ్డ డాక్టర్‌ను ఏం చేయాలి? ఆ డాక్యుమెంట్లను తప్పుడు రిజిస్ట్రేషన్ చేయడానికి.. మళ్లీ చట్టానికి విరుద్ధంగా రద్దు చేయడానికి పాల్పడ్డ సబ్ రిజిస్ట్రార్‌ను ఏం చేయాలి? వారిమీద క్రిమినల్ కేసులు ఉండవా? అంటూ హైకోర్టు సీనియర్ న్యాయవాది బి.పురుషోత్తమ రెడ్డి కూడా ప్రశ్నిస్తున్నారు. వీరిద్దరి మీద పూర్తి విచారణ చేయాల్సిందేనని ఆయన డిమాండ్ చేస్తున్నారు. తక్షణమే ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని విచారణకు ఆదేశించకపోతే న్యాయస్థానంలో వారిద్దరిని నిలబెట్టడం ఖాయమని హైకోర్టు సీనియర్ న్యాయవాది బి.పురుషోత్తమరెడ్డి హెచ్చరించారు. ముడా కేసులోకర్నాటక ముఖ్యమంత్రిని విచారించేందుకు కర్ణాటక గవర్నర్ థాపర్‌చంద్ గెహ్లాట్ ఇచ్చిన అనుమతిపై సీఎం సిద్ధరామయ్య కర్నాటక హైకోర్టును ఆశ్రయించినా ఆక్కడ కూడా సీఎం చుక్కెదురైందని, విచారణను ఎదొర్కోవాల్సిందేనని హైకోర్టు ఇచ్చిన తీర్పు అందరికీ గుర్తుండే ఉంటుంది. మరి సీఎం కంటే వీరేమైనా ఎక్కువా? చట్టానికి వీరేమయినా చుట్టాలా? త్వరలో వీరిద్దరూ కోర్టు బోను ఎక్కడానికి సిద్ధంగా ఉండాల్సిందేనని హైకోర్టు ప్లీడర్ బి.పురుషోత్తమరెడ్డి హెచ్చరించారు. మరి వారు కోర్టు బోను ఎక్కుతారా లేక అందరి నోళ్లు నొక్కుతారా? వేచి చూడాల్సిందే!!

# ఉచిత గ్యాస్ పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి

**మాడుగుల నవంబర్ 1 నవభూమి** మాడుగుల నియోజకవర్గం లో దీపం పథకం కింద 42930 మందికి ఉచిత గ్యాస్ సిలిండర్ అందించడం జరుగుతుందని మాడుగుల నియోజక వర్గం ఎమ్మెల్యే బండారు సత్య నారాయణమూర్తి తెలిపారు. నియోజకవర్గ కేంద్రమైన మాడుగుల స్థానిక శ్రీదేవి ఆడిటోరియంలో శుక్రవారం ఈ ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాడుగుల మండలానికి 16, 000 మందికి దేవరపల్లి మండలానికి పదివేలు, చీడికాడ మండలానికి 8155, కోటపాడు మండలానికి 8059 మందికి ఈ ఉచిత గ్యాస్ కలెక్షన్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ ఉచిత గ్యాస్ ను అందించడానికి ప్రభుత్వానికి ఒక నెలకి గాను 11వేల 52 లక్షల రూపాయలు వ్యయం అవుతుందన్నారు.వీటిని ప్రజలందరూ సద్వినియోగ పరచుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో నాలుగు మండలాలకు సంబంధించిన ప్రభుత్వ అధికారులు ఎన్డీయే కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



## తప్పిన పెను ప్రమాదం.. నడిరోడ్డుపై కారు దగ్ధం



**పంగులూరు, నవంబర్ 1 ( నవభూమి )** పంగులూరు మండలంలోని నార్నేవారిపాలెం జాతీయ రహదారి వద్ద శుక్రవారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఒంగోలు నుంచి గుంటూరు వెళుతున్న కారు నార్నేవారిపాలెం జాతీయ రహదారి వద్దకు వచ్చేసరికి షార్ట్ సర్క్యూట్ తో కారులో నుంచి పొగలు రావటంతో గమనించిన డ్రైవర్ కారును రోడ్డుపై ఆపి కిందకు దిగాడు. ఈ క్రమంలో కారులో మంటలు వ్యాపించాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అయినప్పటికీ కారు పూర్తిగా కాలిపోయింది. పెను ప్రమాదం తప్పడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు.

## ఎన్టీఆర్ భరోసా నిరుపేదలకు కొండంత ఆశ్రయం

### జిల్లా కలెక్టర్ వెంకట మురళి



**నవభుమి - బాపట్ల :** ఎన్టీఆర్ భరోసా పథకం నిరుపేదలకు కొండంత ఆశ్రయంగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు.కారంచేడు మండలం అంబేద్కర్ కాలనీలోని లబ్ధిదారులకు పింఛన్ నగదును శుక్రవారం ఆయన పంపిణీ చేశారు.పేద,నిరుపేదలను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని జిల్లా కలెక్టర్ చెప్పారు.సమాజంలో నిరాదరణకు గురైన నిరుపేదలకు భరోసా కల్పించడం అభినందనీయమన్నారు. వృద్ధాప్య,వితంతు,దివ్యాంగులు,కిడ్నీ వ్యాధిగ్రస్తులు,ఒంటరి మహిళలకు ప్రభుత్వం ప్రతినెల పింఛన్ అందిస్తుందన్నారు.లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నెల ప్రారంభం రోజునే పింఛన్ పంపిణీ చేస్తుందన్నారు.జిల్లాలో 2,29,635 మంది లబ్ధిదారులకు రూ.95.61 కోట్ల నిధులు ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. లబ్ధిదారులు పింఛన్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.కార్యక్రమంలో చీరాల ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు,మండల ప్రత్యేక అధికారి సామ్సన్,తాసిల్దార్ జి.అనిత,ఎంపీడీవో గాంధీ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా సంక్షేమమే లక్ష్యంగా జవాబుదారీతనం,

# చిత్తశుద్ధితో రాష్ట్ర ప్రభుత్వం పాలన

### జిల్లా కలెక్టర్ వెంకట మురళి





**నవభూమి - బాపట్ల :** ప్రజా సంక్షేమమే లక్ష్యంగా జవాబుదారీతనం,చిత్తశుద్ధితో రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగిస్తుందని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దీపం-2 పథకాన్ని జిల్లా కలెక్టర్ వెంకట మురళి,చీరాల శాసనసభ్యులు ఎం.ఎం కొండయ్య కలిసి చీరాల మండలం ఈపురుపాలెం గ్రామంలో శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు.అనంతరం సంవత్సరానికి ఉచితంగా ఇవ్వనున్న మూడు సిలిండర్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల హామీలను ప్రభుత్వం సమర్థంగా అమలు చేస్తుందని జిల్లా కలెక్టర్ అన్నారు.ప్రతి సంవత్సరం మూడు సిలిండర్లను లబ్ధిదారులకు ఇవ్వడం సంతోషదాయకమన్నారు.మూడు నెలలకు ఒకటి చొప్పున ఉచితంగా ఇచ్చే సిలిండర్ ఖరీదు రూ.820లు కాగా,ఏడాదికి రూ.2,475లు చొప్పున ప్రభుత్వమే భరిస్తుందన్నారు.రేషన్ కార్డ్ దారులందరికి ఆధార్ కార్డు అనుసంధానం చేసి అమలు చేస్తుందన్నారు.బాపట్ల జిల్లాలో 3.53 లక్షల కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయన్నారు. దీపం-2 పథకం కింద ప్రతి సంవత్సరానికి రూ.87 కోట్లు ఖర్చు అవుతుందన్నారు.రానున్న ఐదేళ్లలో ఉచిత సిలిండర్ల పథకానికి జిల్లాలోని లబ్ధిదారుల కొరకు రూ.437 కోట్లు నిధులను ఖర్చు చేస్తుందన్నారు.ఇలా రాష్ట్రంలోని ఆయా కుటుంబాలందరి కొరకు రూ.13 వేల కోట్లు నిధులు ఈ పథకానికి ఖర్చు చేయడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తూ ముందుకు సాగుతుందన్నారు.ఇది మంచి ప్రభుత్వంగా ప్రజలలో ప్రత్యేక గుర్తింపు పొందినట్లు జిల్లా కలెక్టర్ వెంకట మురళి చెప్పారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే పింఛన్ నగదు మూడు నుంచి రూ.నాలుగు వేల వరకు పెంచినట్లు వివరించారు. ఉదయం 6 గంటలకే లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్ నగదు ఇవ్వడం అభినందనీయమన్నారు. రహదారులలో గుంతలు పూడ్చడానికి మొదటి విడతగా జిల్లాకు రూ.15 కోట్లు నిధులను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. రాష్ట్రాల్లోని రహదారులలో గుంతలు పూడ్చి ప్రజలు సురక్షితంగా క్షేమంగా ప్రయాణించేలా రహదారులకు మరమ్మతు పనులను చేపట్టనుందన్నారు. ప్రజలకు మేలు చేయడమే లక్ష్యంతో పాలన సాగిస్తుందని తెలిపారు.మహిళలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి దీపం-2 పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చిందని చీరాల శాసనసభ్యులు ఎం ఎం కొండయ్య అన్నారు.ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడానికి సూపర్ సిక్స్ పథకాలను తక్షణమే అమలులోకి తెచ్చిందన్నారు. ఈ ప్రభుత్వం ప్రజల ఇబ్బందులను తొలగిస్తుందని, ప్రతి సమస్య పరిష్కరించే దిశగా ప్రయాణం సాగిస్తుందన్నారు. ఎన్డీఏ పాలనలో రాబోయే రోజులన్ని సుభిక్షంగా ఉంటాయని, మరింత మంచి జరుగుతుందన్నారు. ప్రజలకు మేలు చేయడానికి ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తుందన్నారు. ఎన్నికల ముందు ఈపురుపాలెం రహదారి అధ్వానంగా ఉండగా అధికారంలోకి రాగానే రహదారి నిర్మించిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. గుంతల రహదారులతో ప్రమాదాలు జరగడం, ప్రజల ప్రాణాలు కోల్పోతున్న విషయాలను ప్రభుత్వం గుర్తించిందన్నారు. తక్షణమే రహదారుల మరమ్మత్తులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఈపురుపాలెం గ్రామంలో ఒక ఇంట్లో మూడు కుటుంబాలు జీవనం సాగిస్తూ ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. వారందరికీ ఇంటి స్థలాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను ఆయన కోరారు. అనంతరం ఎనిమిది మందికి రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.6.37 లక్షల నగదును చెక్కుల రూపంలో లబ్ధిదారులకు అందజేశారు.పేద కుటుంబాల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పాలన జిల్లా పౌరసరఫరాల అధికారి విలయమ్స్ అన్నారు. పేద మహిళల ఇబ్బందులను శాశ్వతంగా పరిష్కరించడానికి సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. హామీ ఇచ్చిన వెంటనే పథకాన్ని అమలులోకి తీసుకురావడం సంతోషదాయకం అన్నారు. నిత్యవసర సరుకుల పంపిణీలోనూ ప్రభుత్వం పారదర్శకతతో వ్యవహరిస్తుందన్నారు. లబ్ధిదారులంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో చీరాల ఆర్డీవో చంద్రశేఖర నాయుడు, తహసిల్దార్ గోపికృష్ణ, ఎంపీడీవో శివ సుబ్రహ్మణ్యం, కూటమి నాయకులు ఉమామహేశ్వరరావు, డాక్టర్ సజ్జ హేమలత, చంద్రమౌళి, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో మరింతగా రాణించాలి

### కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్

**అమలాపురం .సెప్టెంబర్ 1(నవభూమి. ప్రతినిధి)** జాతీయ స్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో కూడా కోనసీమకు చెందిన క్రీడాకారులు రాణించాలన్నదే తన ఆకాంక్ష అని, ప్రతిభావంతులైన క్రీడాకారులకు అన్నివిధాలుగా సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ . పేర్కొన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జీఎఫ్ఐ) ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో జరిగే వివిధ క్రీడాపోటీలకు ఎంపికైన క్రీడాకారులను కలెక్టర్ మహేష్‌కుమార్ శుక్రవారం కలెక్టరేట్‌లో అభినందించారు. ఇటీవల మార్టేరులో జరిగిన అండర్%-%17 బాస్కెట్‌బాల్ పోటీల్లో పాల్గొని జాతీయ పోటీలకు రాష్ట్ర జట్టుకు ఎంపికైన అంబాజీపేట జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని నిమ్మకాయల ఛారిష్మ సాయి రుత్వి, అండర్%-%14 స్కేటింగ్ విభాగంలో రాష్ట్ర జట్టుకు ఎంపికైన అమలాపురం మహాత్మాగాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాలకు చెందిన కె.కుమార్ చంద్ శ్రీధర్‌ను ఆయన అభినందించారు. ఛారిష్మ గతంలో జాతీయ స్థాయి అండర్%-%14 ఎస్‌జేఎఫ్‌ఐకి రెండుసార్లు, సబ్ జూనియర్స్‌కు ఒకసారి రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించారని డీఈవో వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ క్రీడల్లో మరింతగా రాణించి జాతీయ జట్టుకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. డీఈవో సలీం భాషా, క్రీడాభారతి ప్రధాన కార్యదర్శి పప్పుల శ్రీరామచంద్రమూర్తి, పీడీ కె.ఆదిలక్ష్మిలు అంబాజీపేట ఉన్నత పాఠశాల మైదానంలో బాస్కెట్‌బాల్ సిమెంట్ కోర్టు నిర్మాణం చేయాలని కోరారు. పాఠశాలలో మట్టి కోర్టు మాత్రమే ఉందని, అక్కడే సాధన చేసి ఇప్పటి వరకు తొమ్మిది మంది బాలికలు జాతీయ, అంతర్ యూనివర్శిటీ క్రీడల్లో పాల్గొన్నారని తెలిపారు. బాస్కెట్‌బాల్ సిమెంట్ కోర్టు నిర్మిస్తే మరింత మంది రాణించే అవకాశముందని కోరగా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో డీవైఈవోలు మధుసూదన్ రావు, సూర్య ప్రకాశం, స్కూలు హెచ్‌ఎం కామేశ్వరరావు, పీడీలు పి.సతీష్, కె.ఆదిలక్ష్మి, క్రీడాభారతి ప్రధాన కార్యదర్శి పప్పుల శ్రీరామచంద్రమూర్తి (రాంబాబు), తదితరులు పాల్గొన్నారు.

